# క్రీడలు యువతకు క్రమశిక్షణ నేర్పిస్తాయి

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**
**ఇండోర్ స్టేడియానికి రూ.10 కోట్లు మంజూరు**
**త్వరలో సీఎం చేతుల మీదుగా ప్రారంభం**
**జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్-సీజన్ 2 విజేతలకు బహుమతి అందజేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**
**ఎన్‌జీసీసీ టీజేఆర్ సంగారెడ్డి జట్టుకు రూ.1 లక్ష బహుమతి**



**విశ్వంభర, సంగారెడ్డి** : సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా కొనసాగిన "జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్--సీజన్ 2" ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టు విజేతగా నిలిచి రూ.1 లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకోగా, రన్నరప్‌గా నిలిచిన నిరంజన్--11 పటాన్‌చెరు జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు.అదేవిధంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విభాగాల్లో ప్రత్యేక నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ పర్యవేక్షణలో, నిర్వాహకులు సర్ఫరాజ్, అజర్, ఫహీం, యబా, ఇమ్రాన్ సమన్వయంతో పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

**"క్రీడలు యువతకు క్రమశిక్షణ నేర్పిస్తాయి"..**

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు--ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలు క్రీడల ద్వారా అలవడతాయని ఆమె అన్నారు.

**ఇండోర్ స్టేడియానికి రూ.10 కోట్లు..**

సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి జగ్గారెడ్డి సహకారంతో రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు నిర్మల జగ్గారెడ్డి వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ హాఫీజ్ షేక్ షఫీ, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నియామక పత్రాలు అందజేత



**విశ్వంభర, ఇబ్రహీంపట్నం:**తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ గా బండి మహేష్ నియామకమయ్యారూ. ఈ మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నాడు. అనంతరం బండి మహేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ,ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యమ సమయంలో ఉద్యమకారులు చేసిన ఉద్యమాన్ని మరువలేమని, ఈ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు.



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కోఆర్డినేషన్ మెంబర్ గా పసునూరి వినోద్ కుమార్ గుప్తా నియామకం అయ్యారు.




తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కోఆర్డినేషన్ మెంబర్ గా ఎ. యాదగిరి నియామకం అయ్యారు.



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ సెక్రటరీగా పసుపులేటి పరమేశ్వర్ నియామకం అయ్యారు.



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ ను ఇబ్రహీంపట్నం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం సభ్యులు బండి మహేష్, పసునూరి వినోద్ కుమార్ గుప్తా, ఏ యాదగిరి, పసుపులేటి పరమేశ్వర్ తదితరులు కలిసి సన్మానించారు. ఉద్యమకారుల కోసం ఎనలేని కృషి చేస్తున్న చైర్మన్ ని సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని సభ్యులు అభిప్రాయపడ్డారు.



తెలంగాణ ఉద్యమ కారణం సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ కు చెందిన సిహెచ్ హరీశ్వర్ రెడ్డి కి ప్రశంస పత్రాన్ని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో అందజేశారు.

## ప్రశంసా పత్రాలు అందజేత

విశ్వంభర, హైదరాబాద్:



తెలంగాణ ఉద్యమ కారణం సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురి డివిజన్ కు చెందిన ఎం కిరణ్, ఠాగూర్ శైలేష్ సింగ్‌ల కి ప్రశంస పత్రాన్ని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో అందజేశారు.



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా మెతరి రోజా రాణి నియామకం అయ్యారు.

## ప్రశంసా పత్రం అందజేత

విశ్వంభర, హైదరాబాద్:



తెలంగాణ ఉద్యమ కారణం సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ కు చెందిన చుక్క మెట్టు శ్రీనివాస్ రెడ్డి కి ప్రశంస పత్రాన్ని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో అందజేశారు.



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం సెక్రటరీగా చిలకపాటి పవన్ కుమార్ నియామకం అయ్యారు.

## ఐఎస్ఐలో చేరేందుకు యత్నం.. మేడ్చల్‌లో యువకుడి అరెస్టు

విశ్వంభర, మేడ్చల్:




ఉగ్రవాద గ్రూపుల్లో చేరేందుకు ప్రయత్నిస్తున్న యువకుడిని మేడ్చల్ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని యూపీలోని గాజియాబాద్‌కు చెందిన జయిాద్‌ఖాన్‌గా గుర్తించారు. మేడ్చల్‌లోని ముబారక్ హోటల్‌లో పని చేస్తున్న అతడు.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఉగ్రవాద సంస్థలను ఫాలో అవుతున్నాడు. కొన్నాళ్లుగా ఉగ్రముఠాలను కలిసేం దుకు ప్రయత్నిస్తున్నాడు. పాక్ ఐఎస్ఐలోనూ చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. జయిాద్‌ఖాన్ సామాజిక మాధ్యమాలపై నిఘా పెట్టి పట్టుకున్నారు. అతడి నుంచి నకిలీ తుపాకీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు



**విశ్వంభర, హైదరాబాద్:** ఆమ్‌స్టర్‌డామ్ నుంచి శంషాబాద్ వస్తున్న విమానంలో బాంబు ఉన్నట్టు మెయిల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విమానాశ్రయంలో ల్యాండింగ్ అయ్యే లోపు ఏ క్షణమైనా బాంబు పేలవచ్చంటూ ఆగంతకుడు మెయిల్ పంపించాడు. దీంతో విమానాశ్రయ భద్రతా సిబ్బంది అప్రమత్తమై తనిఖీలు చేపట్టారు. విమానంలో నుంచి ప్రయాణికులను కిందకు దింపి ఐసోలేషన్ ప్రాంతానికి తరలించారు. విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అధికారులు బాంబులేదని నిర్ధరించారు. విమానం సేఫ్ ల్యాండింగ్‌కావడంతో అంతా ఊపిరి పీల్చు కున్నారు.బాంబు బెదిరింపుమెయిల్‌పై విమానాశ్రయం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## రాయదుర్గంలో రేసింగ్.. పోలీసులపైకి దూసుకెళ్లిన కారు

విశ్వంభర, హైదరాబాద్: వీకెండ్ వచ్చిందంటే చాలు నగర శివారులోని సాఫ్ట్‌వేర్ ఐటీ హబ్ ప్రాంతాలు వేదికగా కొందరు యువకులు రెచ్చిపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రేసింగ్ కార్లు, బైక్‌లతో బీభత్సం సృష్టిస్తూ స్థానికులు, వాహనదారులను భయాందోళనకు గురి చేస్తున్నారు. అర్ధరాత్రి నాలెడ్జి సిటీ ప్రాంతంలో కొందరు యువకులు భారీ శబ్దాలు వచ్చేలా ఏర్పాటు చేసుకున్న సైలెన్సర్లతో కార్లు, బైకులను వేగంగా నడుపుతూ హల్‌చల్ చేశారు. టీ-హబ్, ఐకియా, మై హోమ్ భుజ సమీపంలో రోడ్లపై రేసింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో అటుగా వస్తున్న హోండా సిటీ కారును పోలీసులు ఆపే ప్రయత్నం చేశారు. అయితే, కారు డ్రైవర్ ఆపకుండా పోలీసులపైకి దూసుకెళ్లాడు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన కానిస్టేబుల్ రమేష్ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనపై కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు.. ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడిన రేహాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి హోండా సిటీ కారుతో పాటు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల రాకను గమనించిన మిగిలిన రేసర్లు ఘటనా స్థలం నుంచి పరారయ్యారు. నిందితుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

## అగ్ని ప్రమాదాలు జరగకుండా పొలాలను పరిరక్షించాలి



విశ్వంభర, ఖమ్మం బ్యూరో : రైతులు పంట అవశేషాలను కాల్చే క్రమంలో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను చేపట్టాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇటీవల ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అగ్నిప్రమాదాలతో రైతుల పొలాలు దగ్ధమైన ఘటనల పై పువ్వాడ ఆందోళన వ్యక్తం చేశారు. ఓ వైపు పంటలు అమ్ముకునేందుకు రైతులు అవస్థలు పడుతుంటే మరోవైపు పొలాల్లో అగ్ని ప్రమాదాలతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఇలాంటి ఘటనల దృష్ట్యా పంటల బీమాను అమలు చేసి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని పంట అవశేషాలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించి నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి పువ్వాడ సూచించారు. చిన్న తప్పిదంతో చుట్టుపక్కల రైతుల పొలాల్లో ఉన్న పైపులు, మోటర్లు, స్టార్టర్లు, కరెంటు తీగలు, పంట ఉత్పత్తులు తగలబడిపోయి తీవ్రమైన ఆర్థిక నష్టం రైతులకు వాటిల్లిందని అప్పుల చేసి అహర్నిశలు కష్టపడి సాగు చేసిన పంటలు కాలిపోతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని పువ్వాడ చెప్పారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు.

## పూర్తిస్థాయిలో చెరువును అభివృద్ధి చేయకముందే ప్రారంభోత్సవాలు ఎందుకు ?



విశ్వంభర, బడంగ్‌పేట్ : బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని నాదర్‌గుల్ డివిజన్ అల్మాస్‌గూడలో ఉన్న పోచమ్మకుంట చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయకముందే, విద్యుత్ లైట్లు కూడా పూర్తిగా ఏర్పాటు చేయకుండా శనివారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హడావుడిగా ప్రారంభించడం ప్రజలను మభ్యపెట్టడమేనని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ ప్రజలతో కలిసి ఆయన చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుల్లోకి డ్రైనేజీ నీరు కలవడం వల్ల తీవ్ర దుర్వాసన వస్తోందని, ఇక్కడికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన తర్వాతే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకుంటుందని పేర్కొన్నారు. పోచమ్మకుంట చెరువు సుందరీకరణకు రూ.3 కోట్లు ఖర్చు చేశామని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, క్షేత్రస్థాయిలో చెరువును ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో చెరువుల సుందరీకరణ పేరుతో 10 చెరువుల్లో జరిగిన అవినీతి పై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విచారణ కోరుతూ లేఖ రాయాలని డిమాండ్ చేశారు. కోమటికుంట, పోచమ్మకుంట చెరువుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అనుచరులు ఎలా నిర్ణయిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కూడా చట్టప్రకారం పనిచేయాలని సూచించారు. ఎన్నికల ముందు గ్రీన్ జోన్ ఎత్తివేసినట్లు ప్రజలను మోసం చేశారని సబితా ఇంద్రారెడ్డి పై మండిపడ్డారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రజలను మభ్యపెట్టేందుకే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మంత్రి శ్రీధర్ బాబును కలిశారని ఆరోపించారు. ప్రజల సమస్యలపై ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో అధికంగా ఉన్న పన్నుల సమస్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో ఉందని, త్వరలోనే పరిష్కారం అవుతుందని తెలిపారు. నాదర్‌గుల్ డివిజన్ అభివృద్ధికి తాను బాధ్యత తీసుకుంటానని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.